నెం.S1/437(4)/2025-డి.పి.టి.ఓ/ KNSM.

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము,
Dr.B.R.Ambedkar Konaseema Dist. తేది. 26.08.2025.

తూర్పు గోదావరి, కాకినాడ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధి లోని బస్ స్టేషన్ల యందు గల 1 ) ఖాళీ స్టాల్స్/ షాపులు/ క్యాంటీన్లను/ ఫాస్ట్ ఫుడ్స్/ మోటార్ సైకిల్ స్టాండ్స్/ ఆర్.బి.ఐ గుర్తింపు పొందిన బ్యాంకు ఏ.టి.ఎం లు/ గోడౌన్లు, టాయిలెట్స్ నిర్వహించుటకు మరియు 2 ) OPRS , నాన్ స్టాప్ సర్వీసెస్ టికెట్స్ ఇచ్చు కౌంటర్లు (బస్ స్టేషన్ లలో ) నిర్వహించు పనులు కు సెమి స్కిల్డ్, మనుషులను సమకూర్చుటకు కొరకు టెండరు ప్రకటన :

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రహదారి రవాణా సంస్థ, తూర్పు గోదావరి, కాకినాడ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధి లోని బస్ స్టేషన్ల యందు 1 ). స్టాల్స్/ షాపులు/ క్యాంటీన్లను/ఫాస్ట్ ఫుడ్ / మోటార్ సైకిల్ స్టాండ్స్/ఆర్.బి.ఐ గుర్తింపు పొందిన బ్యాంకు ఏ.టి.ఎం లు, గోడౌన్లు, టాయిలెట్స్ నిర్వహించుటకు మరియు 2 ). OPRS మరియు నాన్ స్టాప్ సర్వీసెస్ టికెట్స్ ఇచ్చు కౌంటర్లు (బస్ స్టేషన్ లలో ) నిర్వహించు పనులు కు సెమి స్కిల్డ్, మనుషులను సమకూర్చుటకు కొరకు ఆసక్తి గల వ్యాపారస్తులు నుండి మరియు షెడ్యూలుకులము, షెడ్యూలుతెగలు మరియు ఆర్థికముగా వెనుకబడిన తరగతులు నుండి సీలు వేసిన టెండర్లు ఆహ్వానించడమైనది. వివరములకు జతపరచిన పేజిలను చూడవలెను.

I) ఆయా స్టాల్స్, షాపులు, క్యాంటీన్లు, ఫాస్ట్ ఫుడ్ /మోటర్ సైకిల్ స్టాండ్లు, బ్యాంకు ఏ.టి.ఎం లు, గోడౌన్లు మరియు టాయిలెట్స్ నిర్వహించుట_మొదలైన వాటి వివరములు, వాటిని ముందుగా చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము, నియమ నిబంధనలతో కూడిన టెండర్ ఫారములు తూర్పు గోదావరి, కాకినాడ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాల పరిధి లోని అన్ని డిపో మేనేజర్ల వారి కార్యాలయముల నుండి ఆఫీసు పని దినములలో 15.09.2025 వరకు ఉ||గం|| 10.30 నుండి సా||గం|| 05.00 ల వరకు మరియు 16.09.2025 మధ్యాహ్నం గం|| 01.00 వరకు రాజమహేంద్రవరం డిపో నందు 1) A- క్లాసు బస్ స్టేషన్ల స్టాల్స్ కు రూ 1000/- + జి.ఎస్.టి. , 2) B - క్లాసు బస్ స్టేషన్ల స్టాల్స్ కు రూ 750/- + జి.ఎస్.టి. 3) C- క్లాసు బస్ స్టేషన్ల స్టాల్స్ రూ.250/- + జి.ఎస్.టి. 4). టాయిలెట్స్ నిర్వహించుటకు రూ 1,500/- + జి.ఎస్.టి. నగదు రూపంలో చెల్లించి పొందవచ్చును.

01. లైసెన్స్ కాలపరిమితి:- 1).a) స్టాల్స్/షాపులు/ఫాస్ట్ ఫుడ్ / ఆర్.బి.ఐ గుర్తింపు పొందిన బ్యాంకు ఏ.టి.ఎం లకు 5 సం.లు, b). A - B క్లాసు బస్ స్టేషన్ల కాంటీన్ కు 7 సం.లు, పని తీరును బట్టి మరో 3 సం.లు అగ్రిమెంట్ పొడిగింపు 2). మోటార్ సైకిల్ స్టాండ్స్ కు 4 సం.లు 3).టాయిలెట్స్ నిర్వహించుటకు 2 సం.లు , పని తీరును బట్టి మూడవ సంవత్సరం పొడిగింపు.

02. షెడ్యూలుకులము, షెడ్యూలుతెగలు మరియు ఆర్థికముగా వెనుకబడిన తరగతులకు చెందిన అభ్యర్ధులు మండల రెవిన్యూ అధికారి లేదా తత్సమాన అధికారి గాని లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తించ బడిన అధికారి ఇటీవల జారీచేసిన కుల ధృవీకరణ పత్రమును వారి టెండర్ ఫారం నకు జతచేయవలెను. సదరు కుల ధృవీకరణ పత్రము నకిలీ పత్రమని ఋజువైన యెడల సదరు అభ్యర్ధి ఐ.పి.సి.సెక్షన్ ప్రకారము శిక్షకు అర్హుడు.అంతియే గాక సదరు అభ్యర్ధి చెల్లించిన ధరావత్తు సంస్థ ఖాతాలో జమచేయబడును.

03. బ్యాంకు ఏ.టి.ఎం ల నిమిత్తము రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వారిచే గుర్తింపు పొందిన బ్యాంకులు వారు మాత్రమే అర్హులు.

04. టాయిలెట్స్ నిర్వహించుటకు కాంట్రాక్టర్స్ కార్పోరేషన్ కు లైసెన్స్ ఫీజు చెల్లింపు ప్రాతిపదికన సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్/నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్/వాలంటరి ఆర్గనైజేషన్/ నాన్ ప్రాఫిట్ మేకింగ్ ఆర్గనైజేషన్ మరియు స్థానిక సఫాయి కర్మచారీలు అర్హులు. మరియు సి క్లాసు బస్ స్టేషన్ల యందు టాయిలెట్స్ నిర్వహించుటకు స్థానిక ప్రైవేటు ఇండివిడ్యూవల్స్ కూడా అర్హులు.

06. పైన తెలిపిన స్టాల్స్/షాపులు/కాంటీన్/ఖాళీ స్థలములకు/ఏ.టి.ఎం మొ// నవి నిర్వహించుటకు ఎంపిక కాబడిన అభ్యర్ధి ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. తో వాటికి సంబంధించిన లైసెన్స్ అగ్రిమెంట్ చేయవలయును.

07. పైన తెలిపిన స్టాల్స్ / షాపులు/ కాంటీన్లు/ఖాళీ స్థలములు ఏ.టి.ఎం లు మరియు టాయిలెట్స్ నిర్వహించుట మొదలైన వాటికి ఒక్కొక్క దానికి విడివిడిగా టెండర్ ఫారంలు సమర్పించవలెను.

08. టెండర్ వేయువారు అప్లికేషనుతో పాటు ఆదార్ కార్డు జెరాక్స్ మరియు పాను కార్డు జెరాక్స్ ప్రతులను జతచేయవలయును.

09. టెండర్ వేయువారు అప్లికేషనుతో పాటు టర్మ్స్ అండ్ కండిషన్సలు ప్రతిపేజి క్రింద టెండర్ దారుడు సంతకం తప్పిరంగా చేసి, జత చేయవలయును.

10. టెండర్ ఫారం ను అసంపూర్ణముగా పూరించిన, టెండర్ ప్రకటన యందు పేరుకొనిన వ్యాపారము తెలపకుండాను, టెండర్ ప్రకటనలో తెలిపిన వ్యాపారము కాకుండా వేరొక వ్యాపారము తెలిపినను, నిర్ణయించిన ధరావత్తు సొమ్ము (EMD) కంటె తక్కువ చెల్లించిన టెండర్ ఫారం ను తిరస్కరించి, వారు చెల్లించిన ధరావత్తు సొమ్మును కార్పోరేషన్ ఖాతాకు జమచేయబడును.

(తరువాత పేజి)

11. పూర్తి చేసిన టెండరు ఫారములతో ధరావత్తు (EMD) మొత్తానికి పబ్లిక్ ట్రాన్స్ పోర్ట్ డిపార్టుమెంటు, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, (PUBLIC TRANSPORT DEPARTMENT, GOVERNEMENT OF ANDHRA PRADESH, RJY) వారి పేర చెల్లు బాటు అగునట్లు ఏదేని జాతీయ బ్యాంకు నుండి పొందిన క్రాస్డ్ డిమాండ్ డ్రాఫ్ట్ (చెక్కులు అనుమతించబడవు) జత చేసి సీల్డ్ కవర్లో వుంచి ప్రతి స్టాల్ కు వేరు వేరుగా కవరు మీద జిల్లా పేరు, స్టాల్ నెంబరు, వ్యాపార స్వభావము, బస్సు స్టేషన్ పేరు వ్రాసి టెండరు ఫారంలు ది. 16 09 .2025 ఉదయం గం|| 10.30 నుండి మధ్యాహ్నం గం|| 02.00 ల లోపు రాజమహేంద్రవరం, జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము నందు విడివిడిగా ఏర్పాటు చేసిన సదరు జిల్లా లకు సంబంధించిన టెండర్ బాక్స్ నందు వేయవలయును.

12. సదరు సీలు వేయబడిన టెండర్ ఫారంలు అదే రోజు అనగా ది.16.09.2025 మధ్యాహ్నం గం|| 03.00 లకు టెండర్ దార్ల సమక్షములో తెరవబడును.

13. ఎంపిక కాబడిన లైసెన్స్ దారుడు లైసెన్స్ ఫీజు తో బాటు జి.ఎస్.టి కలిపి చెల్లించవలెను.

14. ఆర్.టి.సి లో పనిచేయుచున్న వారు కాని, వారి కుటుంబ సభ్యులు గాని టెండర్ల నందు పాల్గొన రాదు.

15. పైన తెలిపిన స్టాల్స్ యొక్క కొలతలు మార్పు చేయు అధికారం మరియు ఎట్టి కారణం చూపకుండా ఏదైనా 1 లేదా అన్ని స్టాల్స్ ను రద్దు చేసే అధికారం సంస్థకు కలదు అని తెలియజేయుడమైనది.

16. కమిటి నిర్ణయమే తుది నిర్ణయం.

## 2 ) OPRS మరియు నాన్ స్టాప్ సర్వీసెస్ టికెట్స్ ఇచ్చు కౌంటర్లు (బస్ స్టేషన్ లలో ) నిర్వహించు పనులు కు సెమి స్కిల్డ్, మనుషులను సమకూర్చుటకు కొరకు:

| SL. NO | DEPOT | NAME OF WORK | NO.OF WORKRS | | | | Minimum Value of Contract | EMD |
|---|---|---|---|---|---|---|---|---|
| | | | SKILLED | SEMI SKILLED | UN-SKILLD | TOTAL | | |
| 1 | AMP | OPRS, NON-STOP Ticket Booking Counters at Amalapuram Bus Station | 0 | 6 | 0 | 6 | 109374 | 110000 |
| 2 | KKD | OPRS, NON-STOP Ticket Booking Counters at Kakinada Bus Station | 0 | 10 | 0 | 10 | 182290 | 200000 |
| 3 | RJY | OPRS, NON-STOP Ticket Booking Counters at Rajahmundry Bus Station | 0 | 8 | 0 | 8 | 145832 | 150000 |

01. పని వివరములు, ధరావత్తు వివరములు, ప్రతీ పనికి విడి విడిగా టెండర్ ఫారంలో ఇవ్వబడినవి. డిపో ల వారిగా విడి విడి గా దరఖాస్తు ఫారములు కొనవలెను.

02. అన్ని కాంట్రాక్టు పనులకు కాలపరిమితి 02 సంవత్సరములు, పని తీరును బట్టి మూడవ సంవత్సరం పొడిగింపు.

03. టెండర్ దరకాస్తు ఫారములు పూర్వపు తూర్పు గోదావరి రీజియన్ పరిధిలో(ఇంకను కొవ్వూరు, నిడదవోలు డిపోలు) గల అన్ని డిపో కార్యాలయములలో 15.09.2025 వరకు కార్యాలయపు పని దినములలో ఉ||గం|| 10.30 నుండి సా||గం|| 05.00 ల వరకు టెండర్ ఫారములు అమ్మబడును మరియు తేది.16.09.2025 మధ్యాహ్నం గం||01.00 వరకు రాజమహేంద్రవరం డిపో నందు అమ్మబడును.

04. టెండర్ ఫారం ఒక్కంటికి ఈ క్రింది విధముగా చెల్లించి పొందవచ్చును. ప్రతి డిపో కు ప్రతి పనికి విడివిడిగా దరకాస్తు చేయవలెను.

05. టెండర్ ఫారం ఒక్కంటికి రూ || 1,770/- ( రూ.1500/- ధర + రూ. 18% GST/- అమ్మకం పన్ను) చెల్లించి పొందవచ్చును

06. సీలు వేసిన టెండర్ ఫారంలు ది.16.09.2025 మధ్యాహ్నం గం||02.00 ల లోపు డి.పి.టి.ఓ,రాజమహేంద్రవరం వారి కార్యాలయము నందు ఏర్పాటు చేయబడిన టెండర్ బాక్స్ నందు వేయవలయును.

07. సదరు సీలు వేయబడిన టెండర్ ఫారంలు అదే రోజు అనగా ది.16.09.2025 మధ్యాహ్నం గం||03.00 లకు టెండర్ దార్ల సమక్షములో తెరవ బడును.

08. కనిష్ట కాంట్రాక్టు విలువ కంటె తక్కువ మొత్తంనకు టెండర్ వేసినచో కమిటి ఎట్టి పరిస్థితిలోను టెండర్ పరిగణలోనికి తీసుకొనబడదు మరియు ధరావత్తు సొమ్ము జప్తు చేయబడును.

09. టెండర్ ఫారం లో చూపబడిన EMD మొత్తమును, పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ డిపార్టుమెంటు , గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్, RJY పేర డిమాండ్ డ్రాఫ్ట్ (డి.డి) రూపంలో చెల్లించి డి.డి. ని టెండర్ ఫారం నకు జతచేసి వేయవలయును.

10. కమిటి నిర్ణయమే తుది నిర్ణయం.

(signature)

జిల్లా ప్రజా రవాణా అధికారి
ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.,
డా ||బి ఆర్ అంబేద్కర్ కోనసీమ ||జిల్లా, అమలాపురం